16 పేజీలు అర్థణా.

R.No.M 3152.

* ముఖ్య విషయాలు. *

ఆశీర్వాక్యాలు-

రాజాజీని నియంతని విమర్శిస్తారు.

అఖిలభారత రైతువిషయాలు

వల్లెటూళ్ల స్థితి.

గొంపలగూడెంలో దౌష్ట్యం

మైనారు తబ్బిబ్బులు.

# జమీన్ రైతు

సంపుటం 9 | శుక్రవారము నెల్లూరు 22—7—38. | సంచిక 28

# మళ్లీ రష్యా-జపాను యుద్ధమా?

## మంచూరియాలో రష్యా సేనలు.

ఒకవైపున చీనాజపానుకు యుద్ధం ఎడా తెరిపి లేకుండా జరుగుతుంటే - మరోవైపున సోవియట్ రష్యాకు జపానుకు పరిస్థితులు మారాయి. రష్యా సేన మంచుకో కొండలమీద విహారం చేస్తున్నాయి.

### జూలై 17:

సమ్మెటమీద సరియైన దెబ్బ కసిన ప్పుడే అగ్నికణాలు లేగుతాయి కదా అలాగే రష్యాజపానుకు యుద్ధం వచ్చిందనగానే యూరప్ అంతా కళ్లు తెరిచింది కాని జపాను మట్టుకు అటు చీనా - యిటు రష్యా మధ్య యిరుక్కొని రెండు వైపుల కత్తిరింపుగ వుంది.

మంచూరియాకూడా పోతుందేమోనని జపానుకు గుండె హడలిగా వుంది.

అందులో చీనా యుద్ధంలో జపానుకు ఎంతో జన నష్టం - ఆర్థిక దుస్థితి ప్రబలి నిరుద్యోగత పీకిస్తుంది. జపాను బొక్కసంలోని డబ్బు అంతా అయిపోగా ప్రజలు ఆకలో అని అటవటపడుతుండగా మరోక సైన్యాన్ని ఎదుర్కొనాలి. లేకపోతే జయించిన మంచూరియా పోగా చీనాలో జయించింది కూడా పోతుంది. పాపం కరువులో అధికమాసంలాగ జపానులో అసంతృప్తి జ్వాలలు చెలరేగి జపానంతా భస్మీపటలం చేస్తుంది అనేవార్తలు ఉదరాగ్ని చల్లార్చ అసాధ్యం అభేద్యము. ఇక జపానుమీద రష్యాకూడా దెబ్బ తీసుకుంటే జపాను సర్వనాశమవుతుందని బాగా తెలుసుకొన్న జపాను, రష్యా మంచూరియా మీద దండయాత్రకు అసమ్మతి ప్రకటించింది. నేడు రష్యా సేనలు పసిఫిక్ మహాసముద్రతీరం దగ్గరవున్న మంచూరియా సరిహద్దుదాటి మంచూరియా దేశంలోపలికి వచ్చాయని టోకియోపత్రిక ప్రకటించింది.

అంతేకాకుండా రష్యావారు చాల ముఖ్యమైన జపాను ఓడరేవులలో ఒకటయిన రస్కిన్ ఓడరేవుకు ఎదురుగా రక్షణ శిబిరాలు కడుతున్నారని జపాను పత్రికా సంస్థవారు ప్రకటించారు.

అందుకు జపాను తీవ్ర నిరసనపూరిత లేఖ వ్రాస్తూ రష్యాప్రభుత్వం ఆపని చేయడం చాల అవసరమనిగాని న్యాయమనిగాని చెప్పవీలులేదు.

గనుక మంచూరియాలోంచి రష్యా వారు తమ సైన్యాన్ని వెంటనే మరలించాలని లేకపోతే యికమీదట యిలాంటివి జరుగకుండా రష్యా ప్రభుత్వం పూచీకత్తు యివ్వాలని జపాను కోరింది.

* * *

### జూలై 18

నేటి రాయిటరు వార్త చూస్తే రష్యా జపాను కోరికను ససేమిరా అనినట్లు తెలుస్తుంది రష్యాకు ఎంతవరకు తన సామ్యవాద శక్తులతో సామ్రాజ్యకాంక్షను సర్వనాశనం చేసి ప్రపంచశాంతిని చేకూర్చాలని—

పీడిత చీనాకు సహాయంచేసి రక్షించి జపానుకు మంచి గుణపాఠం ప్రపంచానికి ఒక నీతి గరపాలన్నట్టుంది వుద్దేశం.

నేడు రష్యా జపానును ఎదిరిస్తుందంటే చీనాకు ఎంతో వుపకారిగా వుండన్నమాట.

అసలు జపాను నిలవడానికి కూడా మంచూరియా పెట్టనికోట.

జపాను మంచూరియాకు హృదయం లాంటిది.

మంచూరియాను పక్కబలంగా పెట్టుకొని జపాను చైనా మీదకు యుద్ధానికి మొదట కాలుదువ్వింది.

ఇప్పుడు రష్యా జపానుకు పక్కబల్లెమైంది.

ఏమిచేయడానికి జపానుకు పాలుపోక సంధి అంటూ దేవులాడుతుంది. కాని ఆసంధి ఫలమయినట్టే.

* * *

### జూలై 19:

రష్యామంచుకో సరిహద్దుల దగ్గర పరిస్థితులు చాల విషమించాయి.

రష్యాసేన, జపానును చాలతొందర పెట్టడం ప్రమాదకరంగా వుండడము తటస్థించింది.

హంచున్ నగరానికి దక్షిణంగావున్న ఒకకొండను రష్యాసేనలు ఆక్రమించినట్టు నేటి రాయిటరువార్త.

నిజంగా ఆ ఒక్కకొండను స్వాధీనం చేసుకొనడమంటే మంచూరియా అంతా లోబడి నట్టే. మంచూరియాలో సగం జపానునుంచి రష్యాచేతిల్లోకి వచ్చినట్టే.

ఎందుకంటే ఆకొండ లోయిల్లోంచి జపాను సైన్యానికి చిక్కకుండా చెండాడి త్వరలో విజయలక్ష్మిని చేకూర్చుకో వచ్చును.

కాని నేడు రష్యా మంచూరియాను ఆక్రమించడమంటే సామ్రాజ్య విస్తీర్ణానికి కాదు- సామ్రాజ్య కాంక్ష కాదు.

ఆదేశ స్వాతంత్ర్య రక్షణకు- ఆజన్మభూమిని వుద్ధరించడానికి అంతే.

నిజంగా చూస్తే రష్యా జపాను మరోకయుద్ధానికి దారితీస్తుంది అన్న మాట! అప్పుడు హిట్లరు ముసోలినీలు జపానుకు అండగావుండి వెనుకతట్టునుండి ఆయుధాలను సరఫరా చేస్తుంది.

బ్రిటను తెరవెనుకనుండి భాగవతం చూస్తూవుంటుంది జపాను జయాన్ని కోరుతూ.

* * *

### జూలై 20:

రష్యా జపానువారికి కొన్ని సంప్రదింపులు- రాయబారాలు నడిచాయి-

రష్యావారు తను సేనల్ని మంచూరియానుండి వెంటనే మరలించాలని లేకపోతే తీవ్రచర్య తీసికొని- ప్రతిక్రియ చేస్తామని 17 న తేదీ రష్యాకు జపాను లేఖ వ్రాసింది.

తరువాత 18 వ తేదీని రష్యాసేన మంచూకో- కొరియా సరిహద్దుల్ని ఆక్రమించడం- ఆ మంచుకో- కొరియా సరిహద్దు రక్షణ వుద్యోగులు రష్యావారిని వెడలిపొమ్మనడం జరిగింది.

ఈ తగాదాను పరిష్కరించడానికి జపానుకు రష్యాకు సంభాషణలు పైసంభాషణలు జరిగాయి. నేడు.

### జూలై 21:

నేటివార్తలు ఆ సంభాషణలు విఫలమయినాయని, రష్యా సంధిషరతులకు ఒప్పుకోలేదని- జపాను సామ్రాజ్యాన్ని అణచటానికి పూనుకొన్నట్టు తెలిసింది. ముసోలినీ సామ్యవాద పిశాచముతో యుద్ధంచేసి గెలుపొందుటలో ఫాసిస్టు ఇటలీరాజ్యం సహాయం చేస్తుందని జపానును త్వరలో విజయలక్ష్మి వరించుగాక అని ఆశీర్వదిస్తాడని వదంతి. హిట్లరుకూడా యీ రష్యా జపాను యుద్ధం సాకుగా తీసికొని ప్రపంచశాంతికి భంగకరంగా వున్న రష్యాకార్మిక ప్రభుత్వాన్ని సమూలంగా నాశనం చేయ నుమకట్టినట్టు ప్రపంచ యుద్ధానికి దారితీసేదానిగా చేయాలని ఆశయం- ఆకవున్నట్టు శాంతి కాముడు హిట్లరు అభిప్రాయం.

భవిష్యత్ కాలగర్భంలో ఏమి యిమిడివుందో?

# భక్త మార్కండేయ

—ముంగమూరు నరసింహారావుగారు బి.ఎ.,బి.యల్.

[illegible]

... lucid intervals ...

[illegible]

(1) ... Lack of continuity.

(2) [illegible]

(3) [illegible]

[illegible]


## WANTED

Organisers on very liberal terms on salary or commission basis for the districts of Chittoor, Chingleput, North-Arcot and South Arcot. Sm ll guarantee is essential. Only influential eople need apply.

**The Superintendent,**
THE VENUS ASSURANCE Co. LTD.,
24, Second Line Beach,
*MADRAS*

# అన్నము నోటికి అందించు చేతివ్రేలిని కొఱుకవద్దు.

## ఆంధ్రరాష్ట్ర సంపాదనకు నేను తోడ్పడెదను.

ఆంధ్రరాష్ట్రం గురించి గుంటూరులో ప్రధానమంత్రి శ్రీ॥ రాజగోపాలాచారిగారి ఉపన్యాసము.

ఇచట సమావేశమైన యీ జనసమూహమున కంతటను ఒక్కటే ముఖ్యవిషయం మనస్సులో ఉన్నది. అదేమనగా ఆంధ్రరాష్ట్రం. ఆ రాష్ట్రం నేను మీకు యిప్పించగలనని భావం మీకు కలదు. మీరెవరు నాకు కోరుకొనిన సంగతులను మీకు యిప్పించగలననియే చెప్పుచున్నాను. మీకు నేను ఉపకారం చేయవలెనని మీరు కోరెదరు. నన్ను అపఖ్యాతిపాలు చేయకండి. మీ అన్నమును మీ నోటికి మీ వ్రేలి అందించుచున్నది. ఆ వ్రేలిని కొఱుకకుడు. మీకు కావలసినది మీరు పొందగలరు. [illegible]

[illegible]

కలిగినా అని నిరుత్సాహపడే వారు కొందరు కలరు. అటువంటివారు మీకు చేయూతగా నిలువవచ్చును. కాని అది కాంగ్రెసుయొక్క ప్రతిష్ఠను చెడగొట్టును. అట్టివారి బలమును మీరు పొందకుడు.

### ఆంధ్ర రాష్ట్రమును గురించి అసెంబ్లీ తీర్మానం.

అసెంబ్లీ ఆంధ్రరాష్ట్రమును గురించి గావించిన తీర్మానం ఏకగ్రీవముగా తయారు చేయుట అవిశేషము. కాంగ్రెసు పార్టీ సభ్యులందరును కలిసి తయారుచేసిన తీర్మానమిది. ఆంధ్రరాష్ట్రమును వ్యతిరేకించు వారు [illegible] తీర్మానమును తయారుచేసిన నపుడు హాజరైయుండిరి. తీర్మాన చర్చలో పాల్గొని యుండిరి. ఈవిషయంలో నేను [illegible] తీర్మానమును ఏకగ్రీవముగా తయారుచేసి యుండెడివారము. [illegible] రాష్ట్రం వచ్చినప్పుడే ఆంధ్రులకు రాష్ట్రం లభిస్తుందని ఆ తీర్మానంయొక్క అర్థం కాదు. అట్టిరాష్ట్ర నిర్మాణవిషయంలో [illegible] ధర్మశాస్త్రమును మీరు ఆమోదించవలెను. [illegible]

[illegible]

### ఆంధ్రరాష్ట్రం కాంగ్రెసు మంత్రివర్గం ద్వారానే లభించును

[illegible]

### శాంతము వహించవలెను.

[illegible]

---

## మునగాల ఎస్టేటు రైతు ఋణబాధ.

ఎస్టేటువారు ఋణ నివారణ చట్టము అమలులోనికి వచ్చినప్పటినుండి రైతులను అమితమైన బాధ పెట్టుచున్నారు. [illegible] జమీందారుగారికి దయాదాక్షిణ్యములంటే ఏ మాత్రము లేవు. ఇట్టి విషాదస్థితిలోనున్న మునగాల రైతులు కాంగ్రెసువారికి తెల్పుకొనుచున్నారు. అందుచే కాంగ్రెసువారు ఋణనివారణ చట్టము కృష్ణా జిల్లాలకు తొందరలో వచ్చునట్టు ప్యాస్ చేస్తామని అనియున్నారు. రైతులు యీ జమీందారు కష్టాలకు భరించలేక ఎస్టేటు గ్రామములు [illegible] తీసుకొనియున్నారు, [illegible] ఎన్నో రకాల బాధలు పెడుతూ యున్నారని కాంగ్రెసువారితో చెప్పియున్నారు. దీనిలో కాంగ్రెసువారు ప్రభుత్వమువారి ఒక్కరిపోర్టు కూడా చెయ్యనట్లు తోస్తున్నది. కాబట్టి యీ విషయములో కాంగ్రెసువారు శ్రద్ధగా చర్య తీసుకొనవలెనని కోరుచున్నాను. అదికాకను జమీందారు రైతుల నిర్బంధపెడ్తూ వారితో మళ్లీ పున స్పష్టిగా కొత్త ప్రతులను యగ్రిమెంటులను ఖరారునామాలను వ్రాయించుకొనగలందులకు ప్రయత్నము చేస్తున్నట్లు సూచనగా తెలియుచున్నది.

అందుచే రైతులు ఒప్పుకొనని వారు పెట్టే కష్టాలకు అయినా ఓర్వుతూ వారు అనేమాటలను పడుతూ ఖరారునామాల యగ్రిమెంటులను పత్రములను వ్రాయుటలేదు. కనుక ఈవిషయము కాంగ్రెసువారు శ్రద్ధగా చర్య తీసుకొనవలెనని కోరుచున్నారు. ఋణనివారణ చట్టమును గురించి కృష్ణాజిల్లాకు తొందరలో ప్యాస్ చేయవలెనని కోరుచున్నాము.

—ఒక ప్రజాసేవకుడు.

## 3000 మంది వ్యవసాయ కూలీలసమ్మె.

నెల్లూరు తాలూకాలోని కోటకల్లికూరూరు, చరకవిపూడి, మామిడిపూడి, వైశంపురం, [illegible] సోమరాజుపల్లి, ముకిచరి పాళెం మొదలైన గ్రామములలో సుమారు 3000 కూలీలు సమ్మెచేయుచున్నారు. [illegible]

[illegible]

రా. ఆదిశేషయ్య.

---

## బాలభాస్కర

పాపల ప్రపంచమున పరిపాటి వన కడుపునందు బల్లలు పెరుగు జాడ్యమును సర్వనాశనము చేయుటకు, నివారించుటకు ప్రత్యేకశాస్త్ర పరిశోధనలవల్ల తయారు చేయబడినది. వ్యాధి ఎంత ముదిరినను నిస్సందేహముగా మూలవిచ్ఛేదము చేయగలదు. జ్వరము, దగ్గు, అజీర్తి, కాళ్ళుచేతులఉబ్బులు మున్నగు అన్ని వ్యాధుల కుపయుక్తము.

ఉత్పత్తిదారులు.

### ఆయుర్వేదాశ్రమము, మద్రాసు.

విక్రేతలు:- అమర్ చంద్, సోభాచంద్, మదరాసు.

---

## కావాలి

16 సం॥ వయస్సుగల సాత్తాద శ్రీవైష్ణవ రూపవతియైన వితంతువు పునర్వివాహము చేసుకొనగోరుచున్నది. వివరములు తెలియగోరువారు ఈక్రింది చిరునామాకు వ్రాయవచ్చును.

తుం. ఫ. గుప్త,
28 అరుణాచలంసెట్టిరోడ్డు,
త్యాగరాజనగరం, మద్రాసు.

---

## ప్రకటన.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్

మా కంపెనీలో 16461 నెంబరు పట్టాదారు గానున్న నెల్లూరుజిల్లా, కూడూరు తాలూకా కోట వాస్తవ్యులు తిన్నిరు రామతీర్థయ్యగారు తమపట్టాను పోగొట్టుకొనినారని తెలియబరచుచు క్రొత్తపట్టాను యివ్వవలసినదిగా కోరినందున 30-7-37 తేదీన యివ్వదలచియున్నాము. సదరు తేదీలోపుగా మాకు ఏవిధమైన ఆక్షేపణలును తెలియబరుపబడని యెడల మారుపట్టా వారికి జారీచేయబడునని యిందు మూలముగా అందరికిని తెలియబరచడమైనది.

బందరు

యం. మంగయ్య,
కార్యదర్శి,
ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్.

---

జమీందారీ

గ్రామకరణముల పరీక్షాదర్శని.

బాలేమర్తి లక్ష్మీనరసింహంగారిచే రచియింపబడిన జమీందారీ గ్రామకరణముల పరీక్షాదర్శని పుస్తకములు, మొదటి, రెండవభాగములు. నూతన మార్పు.

కావలసినవారు:—

బాలేమర్తి నాగభూషణరావు,
మకాం గుంటూరు (అరండలుపేట.)

ఓయబ్బా!! అదేం ప్రజ!!! సముద్రంపొంగినట్లున్నది వేనకువేలు టిక్కెట్లుదొరకక వెనుకకుమరలుచున్నారు.

నెల్లూరులో గత 26 తేడి నుండి ప్రదర్శింపబడుచున్నది

కుబేరా వారి

# ★ భక్త మార్కండేయ ★



తారాగణం

రాయప్రోలు
గగ్గయ్య
జి. యన్. స్వామి
జి రాధాక్రిష్ణయ్య
రామకృష్ణ శాస్త్రి
శ్రీరంజని
శాంతకుమారి
శకుంతల

డైరక్టరు
ఎర్రపు నారాయణమూర్తి, బి. ఎ

అసిస్టెంటు డైరక్టరు
టి. యస్. యల్. మూర్తి.

మ్యూజికల్ డైరక్టరు
ఏ. గోపాలరావు.
కె. గున్నయ్య.

ఆర్టు డైరక్టరు
టి. వి. యస్. శర్మ
విశ్వనాథ కవిరాజు.

దిగ్విజయ నాల్గవ వారం

17-7-38 నుండి నెల్లూరు
22-7-38 „ తెనాలి
18-7-38 „ గుంటూరు
18-7-38 „ కాకినాడ

దిగ్విజయ ఐదవ వారం

22-7-38 నుండి రాజమండ్రి
19-7-38 „ విశాఖపట్నం

ప్రజలు అతిఉత్సాహంతో తండోపతండములుగా వచ్చి చూస్తున్నారు.



## విడుదల తేదీకై నిరీక్షింపుడు.

బ్రాడ్వేటాకీస్- మద్రాసు, దుర్గాకళామందిరం- బెజవాడ, విజయనగరం, ఏలూరు, మచిలీపట్టణం, బెంగుళూరు మైసూరు చికాకోలు.

వివరాలకు:-

కుబేరా ఫిలిమ్సు లిమిటెడ్,
ల్యాండన్స్ గార్డెన్సు, పూనమల్లి హైరోడ్డు, మద్రాసు.

Printer Publisher and Editor, N. V. Ramanaidu Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore